# మహిళా బిల్లు చారిత్రాత్మకం

- మహిళా సాధికారతకై భారత్ మరో ముందడుగు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగా కిరణ్
- మోడీ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ కొత్తగూడెంలో భారీ ర్యాలీ
- కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



**శామ్, సెప్టెంబర్22(కెరటం ప్రతినిధి)**

భారత దేశంలో మహిళా సాధికారతకై మరో ముందడుగు పడిందని ఇది చారిత్రాత్మకమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.రంగా కిరణ్ అన్నారు. చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్లో బిల్లు ఆమోదింప జేసిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.రంగా కిరణ్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ మహిళ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున నరేంద్ర మోడీ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ కొత్తగూడెం ఓల్డ్ బస్సు డిపో నుండి గణేష్ టెంపుల్ మీదుగా సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్ట్ ఆఫీస్ సర్కిల్ గుండా బస్టాండ్ అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించారు. ఈ సందర్భంగా కె.వి.రంగా కిరణ్ మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వన మోక్షం కలిగించిందని, దీంతో యావత్ భారత దేశంలో చట్టసభలో మహిళల ప్రాధాన్యత పెరిగి, మహిళల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. నూతన పార్లమెంట్ భవనంలో మొట్టమొదటిసారిగా మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. పార్లమెంటులో దాదాపు 10 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం 454 మంది ఎంపీలు అనుకూలంగా ఓటు వేసి బిల్లును ఆమోదింప చేశారని, అదేవిధంగా రాజ్యసభలో నిన్న జరిగిన ఓటింగ్ లో ఏకగ్రీవంగా



బిల్లు ఆమోదించబడిందని అన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర ప్రభుత్వానికి మహిళా బిల్లు ఆమోదింపడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాస్ రావు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరాం, కోశాధికారి జల్లారపు శ్రీనివాస్, కటికల రంజిత్, రాపాక రమేష్, జటంగి కృష్ణ ,సందీప్, వరలక్ష్మి,, రమాదేవి, సమ్మక్క, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.





## మహిళ బిల్లును వెంటనే అమలు చేయాలి

**శామ్, సెప్టెంబర్22(కెరటం ప్రతినిధి)**

పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టడం శుభపరిణామం అని నిర్భయ ఫౌండర్ ప్రెసిడెంట్ అడ్వకేట్ మల్లెల ఉషారాణి అన్నారు. నిర్భయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు మహిళ బిల్లు ప్రవేశ పెట్టడంతో పని అయిపోయిందని అనుకోకుండా రాబోయే ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. బిల్లు అమలులోకి వచ్చిన రాకున్నా రాజకీయ పార్టీలన్ని ఐక్యంగా మహిళలకు 33శాతం సీట్లు ఇచ్చి మహిళ ప్రాధాన్యతకు విలువ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ వాసర్ల నాగమణి, సోషల్ ఆక్టివిస్ట్ గెద్ద వీణ, నిర్భయ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ నల్లపు శిరీష, బండ రాగిణి, రమ్య అడ్వకేట్, నాగేందర్ హై కోర్ట్ అడ్వకేట్ దీప్తి, అనూష తదితరులు పాల్గొన్నారు.





## రామవరంలో ఉచిత మెడికల్ క్యాంప్

**శామ్, సెప్టెంబర్22(కెరటం ప్రతినిధి)**

సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలెం రాజు ఆదేశానుసారం ఎం శ్రావణ్ కుమార్ సీనియర్ పిఓ జీకేఓసి, కొత్తగూడెం ఏరియా పరిధిలోని 9వ వార్డు రామవరం నందు పరిసర ప్రాంత ప్రజలకు శుక్రవారం ఉదయం 9.00 గంటలకు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు, కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సును నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ హాజరయ్యారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్లో సింగరేణి రుద్రంపూర్ హాస్పిటల్ డాక్టర్ జేతు రామ్, స్టాఫ్ నర్స్ కృష్ణప్రియ, నవీన్, రమేష్ వార్డ్ బాయ్స్ వారి బృందం వారిచే మెడికల్ కాంప్కు హాజరుయిన 60 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఫిట్ సెక్రటరీ సిహెచ్.నాగరాజు, ఏం.రాంబాబు సీనియర్ అసిస్టెంట్ జీ.కే.ఓ.సి ,మోరే రూప 9వ వార్డు రామవరం వార్డ్ కౌన్సిలర్, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.



